# INTRODUCTION.

## పీఠిక.

ఇందలి యంశములను హెన్రి వారెన్, (Henry Warren, K. L) గారి యుపన్యాసములనుండియు, వారు వ్రాసిన పుస్తకములనుండియు మిసెస్ మెర్రిఫీల్డును (Mrs. Merrifield) హెన్రి ముర్రేయును (Henry Murray, F. S. A.) ఫిలిఫ్ ఎచ్ డెలమాట్టియును (Philip H. Delamatte) జే. డబ్లియూ కార్మికేల్‌ను (J. W. Carmicheal) వ్రాసిన గ్రంథములనుండి తీసితిని. అందువలన నా గ్రంథకర్తలకు కృతజ్ఞుడనై యున్నాను.

ఇట్టిగ్రంథములు తెనుగుభాషయందు లేవు. లేవనియే చెప్పవచ్చును. ఇందుచేత నాలోపములను తెల్పుటకే పుస్తకమును వ్రాయఁ గడంగితిని.

ఈపుస్తక మాసాంతముగ చదువుటకు సరికిరాదు. కృషిచేయువారై చిత్రలేఖనమునందు దారితీయుట కిచ్చగలవారికే యీ చిన్నగ్రంథ ముపయోగపడును.

చిత్రలేఖనము నేర్చుకొనువారికి ఏభాషాజ్ఞానము నక్కఱలేదు. చదువనేరనివారు విద్యయందు ప్రవీణులగుచున్నారు. పండితులు కీర్తి అందుకొనలేకపోవచ్చును. అందువలన నీగ్రంథమును సాధ్యమైనంత సులభశైలిని రచించితిని. నేను పండితుడను కాను. ఈవిషయమున పాండిత్య మనావశ్యకము. అందువలన నాంధ్రభాషాపండితులు నాయందు కినుక బూనకుందురుగాక!

ఈగ్రంథమును చదువువారి కొకమాట. ఒకపర్యాయము చదివి యేకొంచెము మాత్రము గ్రహించినదే చాలునని విడువక ప్రతియంశమును జాగ్రత్తగ గమనించి అనుభవమువలన ప్రవీణులు కావలెను. ఆంధ్రసోదరులెల్లరు మేనను లోకమంతటను వ్యాపింపజేయవలయును.

ఆంగ్లేయభాషయందు గల పారిభాషికపదములకు సరియైనవి తెనుగునందు లేవు. నాకు సరియైనవని తోచినంతవరకు కల్పించుటకు ప్రయత్నించితిని కాని నిష్ప్రయోజనమైనది. ఆంధ్రభాషాజ్ఞానులును, అనుభవశాలులును ఇట్టిపదములను కల్పించి నాకు తెలియజేసినయెడల రెండవకూర్పునందు సవరించుకొనెదను. ఈగ్రంథమునం దెందు దోషములున్నను చదువరులు సవరించుకొనిన వారికి కృతజ్ఞుడనై యుందును.

ఈపుస్తకము రచించుటకు ... నా మిత్రుడును ... మ.రా.రా.శ్రీ., ... ప్రధానోపాధ్యాయులుగా నున్నవారును, మ.రా.రా.శ్రీ., గోటేటి రామదాసు పంతులు, బి.ఏ., గారికిని, ఈపుస్తకమును పరిశోధించి ... శాస్త్రపండితులగు మ.రా.రా.శ్రీ. ... వెంకటరావు పంతులు, బి.ఏ., ... ఈగ్రంథమును వ్రాయుటయందు నాకెంతేని సహాయముచేసిన నాస్నేహితులకును ... నే నెంతయు కృతజ్ఞుడను.

ఈచిత్రలేఖనమందు మిక్కిలి యభిరుచిగలవారును, సంస్కృతాంధ్రగ్రంథము లనేకములు ప్రకటించి ఆంధ్రదేశమునకు మహోపకారము నొనర్చినవారును, చెన్నపురి: వావిళ్ల. రామస్వామి శాస్త్రులుగారి పుత్రులగు శ్రీ వావిళ్ల. వేంకటేశ్వరులుగారి ప్రోత్సాహమున నేనీగ్రంథమును పూనుకొన్నవాఁడను కావున వారికి నా కృతజ్ఞతను వెల్లడించుచున్నాను.

**జయపురము,**

**30-1-1918.**

ఇట్లు విన్నవించు

భాషాసేవకుడు,

తలిసెట్టి. రామారావు,

గ్రంథకర్త.

## నాల్గవ ప్రకరణము.


వృక్షములు:— మొదట మెత్తని పెన్సిలును తీసికొని చెట్టుయొక్క ఏభాగమునందు ఎక్కువనీడ యున్నదో దానిని వ్రాసి పిమ్మట వెలుతురు పడుచున్న భాగములను వ్రాయవలయును. తరువాత కొమ్మలు పైకిపోవు టుల జాగరూకతతో వ్రాయవలెను. పిమ్మట మొండెమును చిత్రింపవలెను. **6**—1 చూడుము.

కొన్నికొన్ని సమయములయందు కొమ్మలు కానబడును. వీనిని వ్రాయుటయందు జాగరూకత గలిగియుండవలెను. చెట్టుయొక్క మొండెము మిగుల పెద్దదిగ నుండి కొమ్మ లంతకంతకు సన్నమైపోవును. **6**—2 చూడుము.

అనేకజాతుల చెట్లున్నవి. మఱ్ఱిచెట్టు పొట్టిగను వట్రువుగను ఉండును. మునగచెట్టు పొడవుగ నుండును. కొన్ని చెట్లయం దచ్చటచ్చటమాత్ర మాకు లుండును. కొబ్బరి చెట్టుయొక్క కొనయందే ఆకు లుండును. వివిధజాతుల చెట్లను వ్రాయుటయందు వానివానికరూపును ప్రదర్శించుచు వ్రాయవలెను. **6**—3 & 4 చూడుము.


తుప్పయొక్క మొండెము కానరాదు.

**6**—5 చూడుము.



దూరమున నున్న చెట్లసమూహమునందు కొమ్మలు కాని విడి విడి చెట్లు కాని కానబడవు. **28**—చూడుము.

ఆకు లనేకవిధములు. మొదట చేతితో కొలతగా గీచి యాకారమును వ్రాయవలెను ఇది బాగుగ వచ్చిన తరువాత కొమ్మలను వ్రాయవలెను. **7**—చూడుము.



[illegible] ము. **16**—౨ చూపటము.

[illegible] మొదట 1-వ నెంబరు గీతను [illegible] దీనిని రెండు సమభాగములుగ [illegible] ను వ్రాయవలెను. పిమ్మట పట [illegible] కారమును వ్రాయవలెను. ఈ [illegible] నుండి "క" అని రెంటిదా [illegible] నొకరేఖను గీయవలెను. 'క' [illegible] యుంచవలెను తరువాత 3-వ నెంబరు గీతలను [illegible] టమునందు చూపిన ప్రకారము లిఖింపవలెను. తరువాత 1, 2, 4 నెంబరుల గీతలను రబ్బరుతో తుడిచి వేయవలెను.

చిన్నటను మఱచితిని. ఇట్టి చిత్రములను వ్రాయునపుడు అనావసరములైన గీతలను రబ్బరుతో తుడిచి వేయుట ముఖ్యము.

## గోపురాకారము.

**16**—౪ చూపటము.

ఇదివరకు త్రిజమునందు చెప్పిన ప్రకారము క్రింది మట్టమును వ్రాసి 1-వ నెంబరుగీతను కోణమునందు వలెనే వ్రాయవలెను. పిమ్మట 2-వ నెంబరుగీతలను వ్రాయుట కష్టములేదు. ముందు చెప్పినవిధముగ నావసరములేని గీతలు నన్నిటిని రబ్బరుతో జాగ్రత్తతో చెరిపివేయవలయును.

## గోళము.


**16**—౫ చూపటము.

ఇది యొక పాత్రాకారమువలెనే కానబడును. మొదట దీనియొక్క వ్యాసమును వ్రాసి దానిని రెండు సమభాగములుగా భాగించి ఆమధ్యస్థలమునుండి సమకోణములు వచ్చునటుల అదియే పరిమాణముగల మఱి యొక వ్యాసమును వ్రాయవలెను. తరువాతను వలయాకారమును జాగ్రత్తగా వ్రాయవలెను.

## వివిధములైన ఘనపదార్థభాగములు. **17**—1 చూ.

ఇదివఱకు చెప్పినప్రకారము పైన చెప్పినవి వ్రాయుట మిగుల సులభము. కాని వీనిని జాగ్రత్తగా వ్రాయవలెను. ఇవన్నియు చక్కగ నభ్యసింపవలయును. మనకు సహాయముగా అకు వ్రాసుకొన్న యనావసరములైన గీతల నన్నిటిని రబ్బరుతో చెరిపి వేయవలెను.

తరువాతను కుర్చీబల్లలు, మేజాలు, గిలాసములు, పెట్టెలు మొదలగునవి వ్రాయుట నభ్యసింపవలెను.



17

# మూఁడవ భాగము.

## ప్రదేశ చిత్రలేఖనము.

### మొదటి ప్రకరణము.

మన నేత్రములు గొప్ప యంత్రములు. ఇవి లేని జీవనమెందుకు? మనుజులు తమ చాకచక్యమును బట్టి వీని నుపయోగించెదరు. ఒక మూర్ఖుని యొద్ద నొక సుప్రసిద్ధ చిత్రము నుంచిన యెడల "ఇది బాగుగ లేదు. రంగులు దట్టముగ నుండిన బాగుగ నుండును" అనును. దానినే యొక చిత్రలేఖకుని యొద్ద నుంచిన నెంతో ప్రశంసించును.

మన మేదైన ప్రదేశమును (Landscape) చిత్రింపవలెనన్న చాల జాగరూకతతో నొక దృశ్యము (Scene) ను ఎంచుకొనవలెను. అది మనోహరముగ కాంతికరముగ నుండవలెను. ఇందుకు మనుజునకు చిత్రలేఖనాభ్యాసము ముఖ్యము. మనయభ్యాస మెక్కువైనకొలది మంచి దృశ్యములను ఎంచుకొను శక్తి గలుగుచుండును.

మన మేదైన మార్గమున బోవునపుడు ఒక సుందరమైన దృశ్యము దృగ్గోచరమగును. 18 చూడుము.



18

కాని మనము దీనిని వ్రాయునపుడు మొదట దృష్టి [illegible]గీతను గ్రహింపవలెను. దానింబట్టి మనము చిత్రమును వ్రాయవలెను. ఆ గీతకు పైనున్న వస్తువుల దిగువ భాగము కాన్పించును గాని పైభాగము కాన్పింపదు. దానికి దిగువనున్న వస్తువుల పైభాగము ప్రధానముగ కాన్పించును. అందువలన ఆ గీత చాల ముఖ్యమైనది.

18 చూడుము.

వ్రాయునపుడు పెద్దవస్తువులను మొదట వ్రాయవలెను. తరువాత చిన్న వస్తువులను లిఖింపవలెను. ఇవన్నియు వ్రాసిన తరువాత వెనుకభాగము (Background) ను వ్రాయవలెను.

మనకు దగ్గరనున్న వస్తువులు పెద్దవిగ కాన్పించును. దూరమున నున్న వస్తువు లంతకంతకు చిన్నవిగ కాన్పించును. దీనింబట్టి మనము వ్రాయుగీతలను నిర్ణయించెదము. ఇంకొక సంగతి గమనింపవలసియున్నది. [illegible] నందు దగ్గరనున్న యొక గడ్డిపోచ కనబడును. కాని దూరమునున్న యొక [illegible] కాన్పింపకపోవచ్చును. అందువలన చిత్రము వ్రాయుటయందు బహుజాగరూకతతో నుండవలెను.

మన మొక చిత్రము నూహించి వ్రాయుటయందు పెక్కుతప్పిదములకు లోనౌదుము. ఇంగ్లాండుదేశమునందు ఓకు (Oak) వృక్షములు మొలచును. ఆఫ్రికాయందు ఖర్జూరపుచెట్లు పెరుగును. [illegible] ముందు ఓకుచెట్లమధ్య నొక ఖర్జూరపుచెట్టు నుంచి దానిక్రింద నొక నెమలిని కూర్చుండబెట్టినయెడల హాస్యాస్పదము. సందర్భానుసారముగ వ్రాయవలెను. ఆఫ్రికాయందు దొరకు [illegible] వ్రాయునప్పుడు [illegible] దానియందు [illegible], ఖర్జూరపువృక్షములు వ్రాసిన బాగుగ నుండును. కాని [illegible] ఉండవు. ఆ దేశములయందు సూర్యుఁడు తీవ్రముగ ప్రకాశించును. అందువలన నచ్చట సూర్యుఁడు ప్రకాశించుచుండగా నొక మనుజుఁడు చలిచే బాధపడుచున్నట్లుగ వ్రాసిన నసంబద్ధముగ నుండును.

